

నవంబరు 2004
100 పేజీలు
రు. 20/- :: US $ 6
ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక
రచన
ఇంటింటి పత్రిక

సంపుటి : 4
సంచిక : 8
నవంబర్ : 2004

రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **దీపావళి వెలుగులు** చిత్రకారుడు : **కరుణాకర్**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

ఒంటరి పోరాటం
- పాలెపు బుచ్చిరాజు ... 23

విశాలాక్షీ - విగ్రహ ప్రతిష్ఠ
- మద్దాళి నిర్మల ... 27

కథాపీఠం :: సైకోప్రీప్లానియా - శ్రీలత ... 35

కథాప్రహేళిక :: ఆదివారానికి ఇక నాలుగు రోజులే!
- ఉషారాణి భాటియా ... 50

బంధం - ఆదూరి వెంకట సీతారామమూర్తి ... 58

ఆరంభం - అనామకుడు ... 81

## జానపద గీత రచన పోటీ

పోటీ ఫలితాలు ... 61

బహుమతి పొందిన గీతాలు ... 62-75

## కవితాలంకారికులు

రమానాథ్ కందాళ ... 2

ఎస్.వి. రామారావు ... 55

ఎన్. గోపి ... 99

## ప్రత్యేక రచన

'హిమజ్వాల'లో స్త్రీ చైతన్య చిత్రణ
- కె.ఎస్. రమణ ... 32

## శీర్షికలు

ఉత్తర రచన ... 6

పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ: సత్యం మందపాటి

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11

సాహితీవైద్యం - వసుంధర ... 76

రచన సమీక్ష ... 86

## సీరియల్ రచనలు

వై.రాంబాబు & శాయి కథలు - నేపథ్యం ... 12

ఇంత రక్తపాతం ఎందుకు? ... 41
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి

అమెరికాలక్షేపం ... 95
- వంగూరి చిట్టెన్ రాజు

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు, అమెరికా కీలుబొమ్మ పదాలు -డా॥ వేద

శ్రీ పార్థివనామ సంవత్సర ఉగాది సంచికలో ప్రారంభం....

పూర్తిగా తెలంగాణా భాషలో రాయబడిన తొలి తెలుగు నవల

**"ముత్యాల పందిరి"**

రచన : డా॥ పోరంకి దక్షిణామూర్తి

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

# అలనాటి పత్రికలు - తొలి సంచికలు

ఇప్పటి హైటెక్ కాలంలో ఎన్నో వెబ్ పత్రికలు మఖలో పుట్టి పుబ్బలో గతించాయి. అలాంటిది అచ్చులో వచ్చిన ఎన్నో పత్రికలు కాలగమనంలో అంతరించిపోవడంలో ఆశ్చర్యమేముంది?! అలాంటివి కొన్ని వందలు ఉంటాయని అంచనా. తటాలున స్ఫురించిన కొన్ని పత్రికలు –

కర్నాటిక్ క్రానికల్ (తొలి అచ్చు పత్రిక – 1832); వృత్తాంతిని (తొలి వారపత్రిక – 1838); సుజనరంజని (తొలి సారస్వత పత్రిక – 1862); బాలిక (తెలుగు జనానా?) (తొలి మహిళా మాసపత్రిక – 1896); రత్నం (1893); గౌతమి (తొలి దినపత్రిక – 1901); విజ్ఞాన వర్ధని (తొలి విజ్ఞాన పత్రిక – 1894); హిందూ సుందరి (తొలి మహిళా పత్రిక – 1912); త్రిలింగ; కాకతీయ; సుభాషిణి (కరుణశ్రీ); జయభారత్; నవజీవన; ఆంధ్ర భాషా సంజీవిని; శ్రీమద్వర్తమాన తరంగిణి; ది వైజాగ్ పటం అడ్వర్టైజర్; శ్రీ సకల విద్యాభివర్ధిని; అముద్రిత గ్రంథ చింతామణి; శ్రీ కలింగ పత్రిక; కవిత (పిఠాపురం); ఆంధ్ర పత్రిక; భారతి; కృష్ణాపత్రిక; ఆంధ్రప్రభ; చిత్రగుప్త; ప్రజామత; తెలుగు స్వతంత్ర; గృహలక్ష్మి; ఢంకా; యువ (1930), బాల; సంవేదన; వినోదిని; సుదర్శిని; వసుంధర; జ్యోతి (ధనికొండ); ఆంధ్రజ్యోతి (మాసపత్రిక); చుక్కాని; సాహితి; అభ్యుదయ; సృజన; యువ (1960); జ్యోతి (వివిరాఘవయ్య); అపరాధ పరిశోధన; పత్తేదారు; డిటెక్టివ్; ప్రభవ; జయశ్రీ; తరుణ, వసుధ; కవిత (గుంటూరు); లత; వెన్నెల; పొలికేక; సుధ; జ్యోత్స్న; నెలనెలా వెన్నెల; నవనీతం; విజయచిత్ర; వెండితెర; వనిత; విజయ; నీలిమ; బొమ్మరిల్లు; అనామిక; రూపవాణి; బాలజ్యోతి; కాగడా; ప్రజాప్రభ; పుస్తక ప్రపంచం;......

– ఇలా ఎన్నో ఎన్నెన్నో పత్రికలు సుసంపన్నమైన తెలుగు సాహిత్యానికి తమ అవధుల మేరకు సేవ చేసేయి. వీటిలో చాలా పత్రికల గురించి నేటి తరానికి తెలియకపోవడం ఆశ్చర్యం కాదు. నిన్నటి, మొన్నటి తరాలకు కూడా కొంతలో కొంత మాత్రమే తెలుసుండడం విశేషం. వాటిని ఇప్పుడు చూడాలనుకున్నా లభ్యమయ్యే అవకాశాలు అతి కొద్దిగానే ఉన్నాయి. అవీ అందరికీ అందుబాటులో లేవు. అందుకే – వీటిలో మా దగ్గిర ఉన్న, అందుబాటులో ఉన్న కొన్ని పత్రికల తొలి సంచికలను యధాతథంగా ప్రచురించి, ఈ తరానికి వాటి రుచి చూపించాలనే ఆలోచన వచ్చింది. ఇందుకు రచనాభిమానులందరూ తమకు తెలిసిన సమాచారం అందించిగానీ, తమ వద్ద ఆయా పత్రికల తొలి సంచికలు ఉంటే వాటి వివరంగానీ తెలియజేసి సహకరించ వలసిందిగా కోరుతూ.....

మీ

**144**

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 20. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 22. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 24. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 27. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 29. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 32. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 33. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **అమెరికా తెలుగు కథానిక** | 29 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044




**సం**పాదకీయం (సెప్టెంబర్)లో శ్రీ న్యాయ పతి రాఘవరావుగార్ని గురించి చదువుతుంటే గతం గుర్తుకొచ్చింది. 'బాలానందం' వినని రోజు, 'బాల' పత్రిక చదవని నెల లేదు అప్పట్లో నాకు. నా రచనా వ్యాసంగం మొదలైంది 'బాల' పత్రిక లోనే. రేడియో అక్కయ్యగారు, అన్నయ్యగారు హైదరాబాద్ వచ్చాక మరీ సన్నిహితులైనారు. వారు నిర్వహించిన కార్యక్రమాలు ఎప్పటికీ మర్చిపోలేము. వారి శతజయంతి చెయ్యబూన డం చాలా ఆనందదాయకంగా వుంది.

జిక్కీ జ్ఞాపకాలు మనస్సును ఆర్ద్రపర్చినై. జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ కుటుంబ జీవితాన్ని గడిపిన ఆమెను గురించి చదవగలిగే అవకాశం కల్పించిన 'రచన'కు, వ్యాసకర్తకు ధన్యవాదాలు. 'జీవితమే సఫలము', 'సువర్ణసుందరి'లోని రాగమాలిక ఇప్పటికీ నిత్య నూతనంగా వుంటై. ఎ.ఎం.రాజా గారి ఆకస్మిక మరణం ఎంతో ఆవేదనను కలిగించింది.

'మా నాన్న బంగారం' అంటూ బాలూగారు వారి తండ్రిని గురించి వెల్లడించిన భావాలు, వారు రోడ్డు ప్రమాదంలో మరణించడం ఎంతో బాధాకరంగా అనిపించినై. మాతృదేవోభవ, పితృ దేవోభవ, ఆచార్యదేవోభవ అని మన ఆర్యులు వరుసక్రమంలో వారి ప్రాధాన్యతను గూడా సూచించారు.

మూడు ప్రశ్నలు ఒకే జవాబులో ప్రశ్నలు గమనించి ప్రచురిస్తే బాగుంటుంది. పజిలింగ్ పజిల్‌లో మాకు బహుమతి వచ్చి ఇన్ని నెలలైనా అవి పంపనందుకు పజిల్ వ్రాయడానికి నిరుత్సా హంగా వుంది. ఇలా వ్రాయవలసి వచ్చినందుకు అన్యధా భావించరని ఆశిస్తాను.

**- తెన్నేటి అహల్యాదేవి** (హనుమకొండ)

*(ఈ మధ్యకాలంలో పనుల ఒత్తిడి ఎక్కువ కావడం, పత్రిక ఠంచనుగా తేవాలనే ప్రయత్నాల వల్ల విజేతలకు బహుమతులు పంపడంలో జాప్యం జరిగింది - అన్నీ సిద్ధంగా ఉన్నా కూడా! నవంబరులో తప్పక వీలుచేసుకుని పంపగల మని మనవి. - సం॥)*

'మహిషాసురమర్దిని' ముఖచిత్రంతో వెలు వడిన అక్టోబరు 'రచన' బహుసుందరంగా ఉంది. 'ఆంధ్ర సాహిత్య చరిత్ర' ప్రత్యేక వ్యాసం, 'ఆట-వెలఁది' కథ చాలా బాగున్నాయి.

డా॥ పోరంకి దక్షిణామూర్తిగారి నవల 'ముత్యాల పందిరి' కోసం ఎదురుచూస్తున్నాము. ప్రకటనలో తెలంగాణా 'భాష' అని వేస్తున్నారు. తెలంగాణా 'ఏస' (మాండలికం' బరువనుకుంటే) అంటే బాగుంటేందేమో!

**- పాలెపు బుచ్చిరాజు** (బరోడా)

*(ప్రస్తుత కాలమాన పరిస్థితులను గౌరవిస్తూ ఇలాగే వ్యవహరించడం ఉత్తమమని మా భావన - సం॥)*

'చందమామ' మాత్రమే చదివే వయస్సులో చదివిన మొట్టమొదటి పెద్దల కథ 'చీరకట్టు చూడు'. అప్పుడు 12 ఏళ్ళే! పేరు, వ్రాసినవారు గుర్తులేదు. బొమ్మ చూడగానే కథ గుర్తుకొచ్చింది. చూస్తే అదే కథ! చాలా సంతోషం కలిగింది. ఎందుకో రొమాంటిక్ కథగా గుర్తుండిపోయింది.

మళ్ళీ ఆ చిన్నప్పటి రోజులు గుర్తుకు తెచ్చారు. చాలా సంతోషం! ఆ కథ మీద అయి నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇంత చక్కటి కథ వ్రాసినందుకు - 'రచన' పత్రికని చదివే సౌభాగ్యం మాకు కలిగిస్తున్నందుకు మీకు సదా రుణపడి వుంటాను.

డా॥ టి.జె. ప్రకాష్ (విశాఖ)

మీరు కథల పోటీలో నా కథకి రు. 2,500/- బహుమతి ప్రకటిస్తూ రాసిన ఉత్తరానికి కృతజ్ఞుణ్ణి. నా కథ ఇంకా ప్రచురింపబడనే లేదు- సెప్టెంబర్ 'రచన'లో పడుతుంది - కాని మీరు ముందుగానే మీ ఉత్తరంతోనే రు. 2,500/-లకి బాంక్ డ్రాఫ్ట్, మీ 'రచనాభినందనల'తో సంతకం చేసిన రెండు గిఫ్ట్ పుస్తకాలూ, 'రచన' ఆగస్టు సంచిక కాంప్లిమెంటరీ కాపీ అన్నీ వెంట వెంటనే ఇంత దూరంలో వున్న నాకు ఆగస్టు 15కే అందే టట్టు పంపించడం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. నా అనుభవంలో ఇంత ప్రాంప్ట్‌గా పారితోషికాన్ని పంపించడం ఇంకే ఇతర పత్రికా యాజమాన్యం చేసి ఉండలేదు. కొన్ని పత్రికలు పంపిన రచన ప్రచురణకి స్వీకరించాక రచయితకు ఆ విషయం తెలపడం చేయకపోవడమే గాక రచన ప్రచురించ బడిన సంచిక కాంప్లిమెంటరీ కాపీని కూడా పంపించే సాంప్రదాయాన్ని పాటించడం లేదు.

అందుకనే మీకు వెంటనే నా కృతజ్ఞతలు తెలియజేసు కుందామను కున్నాను. కాని అనారోగ్య కారణంగా ఇంతవరకూ రాయడం కుదరలేదు. ఇంత లేటుగా కృతజ్ఞతలు తెలపుకుం టున్నాను.

**- భాగవతుల రామారావు** (చిత్తరంజన్)

సెప్టెంబర్ 2004 సంచికలో అవసరాల రామకృష్ణారావుగారి 'వాడుకలూ - వేడుకలూ' వ్యాసం 'మా' చక్కగా వుంది. ఇలాంటివి పదే పదే ఎందుకు ప్రచురించరు?

'కలి' అనే మాటకి 'బియ్యపు కడుగు నీళ్ళు' అని ఎవరో చెప్పగా విన్నాను.

సరదాకే కాదు, బ్రెయిన్ టీజింగ్‌కి కూడా ఇలాంటి వ్యాసాలు ఉపయోగపడతాయి. ప్రచు రించిన మీకూ, రచయితకూ అభినందనలు.

**- కేతవరపు వెంకట రమణమూర్తి** (విజయవాడ)

డిసెంబర్ సంచికలో వసుంధరగారి 'విధి వంచితులు' చదివాను. అదే సమయంలో డిసెంబర్ 'చందమామ' కూడా చదివాను. వసుంధర గారి 'శంతనుడి నిర్ణయం' కథ కూడా చదివాను. చదువుతున్నప్పుడే అనుకున్నాను - ఇది వసుంధర గారి కథ అయ్యుంటుందని. (బేతాళ కథలు శీర్షికలోని కథ అది. కథా రచన చివర వుంటుంది రచయిత పేరు). నాకు శైలి, శిల్పం అవేమీ తెలియవు. తర్కం, విశ్లేషణ ఆధారంగానే అలా భావించడం జరిగింది. పిల్లల 'చంద మామ'ను చదువుంటే కొందరు ఎగతాళి చేస్తుం టారు. అయినా చదువుతూనే వుంటాను. అది విశేషం కాదు. పిల్లలకూ, పెద్దలకూ కథలు రాస్తూ అందరినీ మెప్పించడమే విశేషం. అది వసుంధర గారి ప్రతిభ. ఈ లేఖ అసందర్భోచితం అని భావిం చరని నేను అనుకుంటున్నాను. కృతజ్ఞతలు.

**- పి. రవిబాబు** (రేపల్లె)

సెప్టెంబర్ 2004 రచన అందింది. థేంక్యూ వెరీ మచ్!

డా॥ ఉన్నవ గోపాలకృష్ణ స్మారక కథల పోటీలో బహుమతి పొందిన కథలన్నీ చదివాను. 'విముక్తి' (అనామకుడు, ముంబయ్) చాలా బావుంది. మానవ సంబంధాలను సమాజ స్థితిని వాస్తవి కంగా తెలిపిన యీ కథ విశిష్టమైనది. చిరకాలం జ్ఞాపకముండే కథ. రచయితకు, 'రచన'కూ నా అభినందనలు.

**- రామమోహనరాయ్** (గుంటూరు)

కథాపీఠంలో కథ 'నిర్ణయం'లో వికలాంగులైన పిల్లలను కన్న తల్లితండ్రుల మనోభావాలని చక్కగా వివరించారు. వికలాంగులైన పిల్లల తల్లి తండ్రులకి కావలసింది జరిగిన దానికి విచారిం చక, జరగబోవుదానిని గురించి ఆలోచించటం వారి పట్ల ఇతరులు చూపించే సానుభూతి, మాన సికంగా కృంగదీస్తూ ఉంటుంది. వికలాంగులలో అనేకరకములైన వారు లక్షలలో ఉన్నారు. అనేకులు తమకు గల లోటుని అధిగమించి విజయవంతంగా జీవితాన్ని సాగిస్తున్నారు. అంటే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి. నాదెళ్ళ అనూరాధ

గారికి అభినందనలు.

- **కె. రామారావు** (హైదరాబాద్)

శ్రీ వై.ఆర్. గాంధీగారు నిర్యాణం చెందాక మీరు 'రచన' సంచికని వారికి అంకితం చేశారు. మీకు ఆయనకి గల స్నేహ సంబంధాన్ని తెలుపుతూ రాశారు. నివాళులర్పించారు. సెప్టెంబర్ సంచికలో వారి అబ్బాయి బాలు చేత జ్ఞాపకాలు రాయించారు. గాంధీగారు - మీరు రాసిన కథలు ప్రచురిస్తున్నారు - బావుంది. నిజానికి నాకు కూడా గాంధీగారితో ఎక్కువ పరిచయం వుంది. వారు బరంపురం వస్తుండేవారు. అంతేకాదు సుమారు ఆరేళ్ళ క్రిందట నన్ను ముఖ్యవక్తగా రాజోలు పిలిచారు. 'రజని-నవరస నాటక సమాఖ్య' వారి వార్షికోత్సవంలో నేను ప్రసంగించాను (1998) ఆ రోజు సభ అయ్యాక నన్ను మామిడికుదురు వాళ్ళ స్వగృహానికి తీసుకువెళ్ళారు. నన్ను సొంత సోదరిగా అభిమానించేవారు. మామిడికుదురులో వాళ్ళ ఇంట్లో ఆ ప్రశాంత మధుర వాతావరణంలో, 'కొబ్బరి చెట్ల గలగలల మధ్య రాత్రి 1 గంట వరకు మాట్లాడుతూనే కూర్చున్నాం. తన వద్దనున్న పక్క గదిలో ఉన్న పుస్తకాలన్నీ చూపారు. శ్రీ గాంధీగారి భార్య, వారి కోడలు, అబ్బాయి (బహుశా చిన్న అబ్బాయి) - వాళ్ళు చూపిన ఆత్మీయత మరచిపోలేనిది. గాంధీగారిని అన్నయ్యగారని, ఆవిడని వదినగారని సంబోధించటమే అలవాటు. ఆయన భౌతికంగా లేకపోవటం నాకు తీరని లోటు. ప్రతి కొత్త సంవత్సరం నాకు దీవెనలందించేవారు. 'నివేదన' అనువాదం ఆయనకి నచ్చిన పుస్తకం. నా రచనలని అభిమానించేవారు. 'నివేదన'పై కోనసీమ పత్రికలో సమీక్షా వ్యాసం వెలువరించారు.

బెంగాలీ అనువాద నవల 'ఇంత రక్తపాతం ఎందుకు' అనువాదం చక్కగా సాగుతోంది. రచయిత్రికి (ఆర్.వి. లక్ష్మీదేవి) అభినందనలు.

- **తుర్లపాటి రాజేశ్వరి** (బరంపురం)

'రచన'లో 'గిఫ్ట్' కథ, దాని మీద రచయిత ప్రసాద్‌గారి కుమార్తె స్వాతిగారి రియాక్షన్, ప్రసాద్ గారి సమర్థింపు చదివేను. మీ సమాధానం కూడా చూసేను. తెలుగు తెలిసిన వారికి ఆ కథ మీకు, చిత్రకారులకీ, మాకూ ఒక్కలానే అర్థం అయింది. నిజానికి ఆ విధమైన అర్థం ఆ కథకి లేనట్టయితే, రచయిత ఉద్దేశ్యం అమెరికన్ వనిత కోరిక సమంజసం, అదె మన్నించేంత విశాల హృదయ భారత మహిళకి లేకపోవడం లోపం అనీ, అలా తమని తాము సరిదిద్దుకోవడం నాగరికత అభివృద్ధి పరుచుకోవడం అనేదే రచయిత అభిప్రాయం అయితే బహుశా 'రచన'లో ఆ కథ చోటు చేసుకోకపోయి వుండేది. కానీ ఆ కథ ప్రసాద్ గారు ఆశించిన అభిప్రాయం వ్యక్తం చేయడం లేదు. బహుశా స్వాతిగారు అమెరికన్ నాగరికత పూర్తిగా సాధించిన భారతీయ వనిత అయి ఉంటారు. ప్రసాద్‌గారు కూతురి మనసు నొప్పించలేక తెలుగు రాని కూతురి అభిప్రాయాన్ని ఖండించడానికి యిష్టపడక, ఇప్పుడు ఈ విధంగా అంటున్నారేమో గాని, కథ చదివిన తెలుగు తెలిసిన వారికెవరికీ మరోలాంటి భావం రాదు. ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అని ఎప్పుడో అన్నారు. ఈనాడు ప్రసాద్‌గారి కూతురి అభిప్రాయాన్ని బలపరచడం చూస్తే "అమెరికా (తెలుగు వారి) వారి భాషకీ అర్థాలు వేరులే" అనుకోవాల్సి వస్తోంది. అయినా మన భాషా పత్రికలలో ప్రచురణకి పంపే కథలు మన అర్థాలకి అనుగుణంగానే వుండాలి. ప్రత్యేక భావాలని ప్రతిబింబాలనుకుంటే తత్వశాస్త్రాలకి భాష్యాల్లా కథతో పాటు ఇటు మీద ప్రసాదుగారి వాఖ్యానం కూడా జోడించి పంపుకోవటం మంచిది. అప్పుడు ఇలాంటి అ(న)ర్థాలు జరగవు.

మా అందరి తరపున మీరు ప్రసాదుగారికిచ్చిన సమాధానం నాకు హర్షం కలిగించింది. కృతజ్ఞతలు. 'రచన' స్థాయి ఎప్పుడూ ఒకేలా మెయిన్‌టెయిన్ చేస్తున్నందుకు చాలా థేంక్స్.

- **వై. లక్ష్మీరాఘవ్** (కోల్‌కట)

సెప్టెంబర్ 2004 'రచన'లో నా కథ 'భస్మాసురహస్తం'కు 'కథాపీఠం' పురస్కారం లభించటం నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఈ కథను సెలక్ట్ చేసిన వసుంధరగారికి, ప్రచురించిన మీకు, ఒక మహా రచయిత్రి శ్రీమతి ఇల్లిందల సరస్వతీ దేవిగారి స్మృత్యర్థం నాకు అందించిన శ్రీ నాగనాథ రావుగారికి, శ్రీమతి సుజాతగారికి, శ్రీమతి సుధాదేవిగారికి, డాక్టర్ చిత్ర గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

- **డా॥ కొరారి వాణీ చలపతిరావు** (హైదరాబాద్)

మరపురాని రచయిత, మంచి మిత్రులు, రాంబాబుగారు మరణించారని తెలిసి చాల విచారించాను.

శ్రీ రాంబాబు సున్నితమైన మనిషి, ఎవరైనా అతన్ని ప్రేమించకుండా వుండలేరు. ఏ రచనలో ఏ మంచి వున్నా, ఏ రచయితలో ఏ మాత్రం ప్రతిభ వున్నా ప్రేమించకుండా రాంబాబూ వుండలేడు. బాల సాహిత్యంలో మంచి రచనలు రావాలని ఇటీవల సంకల్పించి అందుకు కొంత ప్రయత్నం కూడా చేశాడు. శ్రీరాంబాబు శ్రీశాయిల సంయుక్త రచన 'సొతంత్రం చిగురేసింది' మళ్ళీ చదివాను. కాల ప్రభావం చేత వాడిలిపోని కథలవి. అందులో లోకపరిశీలనా, కథాకథనమూ, మనుషుల మీద ప్రేమా నాకు చాలా నచ్చాయి. మీరు 'రచన'ను తదేకదీక్షగా నడపటం రాంబాబుకు సరైన నివాళి. సృష్టిలో తియ్యనిది స్నేహమే! రాంబాబు నిష్క్రమణ తీపి జ్ఞాపకాలను మిగిల్చింది.

- **రామమోహనరాయ్** (గుంటూరు)

ఆగస్టు 2004 సంచిక అందింది. ఆణిముత్యాల్లాంటి రెండు కథలు 'సింహము- కుక్క- పులి', 'అమృత తిలకం' చదివాను. ఆనందంతో పేజి 35లో క్రిందకు కన్ను తిప్పేసరికి కూచిగారి కార్టూను తెగ నవ్వించింది.తెగ నవ్వుకున్నాక వెంటనే మీకీ కార్డు వ్రాస్తున్నా. ఎదరెదర యింకా యేమేం మహత్తర విషయాలున్నాయో ఈ రచనలో తెలియదు. గృహిణుల బలహీనతనూ టివీ ఛానళ్ళ సీరియల్సు మీద వ్యంగ్యాన్నీ ఒక్క కలం పోటుతో గొప్పగా సాధించారు కూచి.

కూచిగారి కుంచె నుంచి యిటువంటి కార్టూన్ల పంట యింకా పండాలని కోరుకుంటూ అభినందిస్తున్నాను వారినీ, మిమ్మల్నీ.

- **మరాశాస్త్రి** (రూర్కెలా)

మీరు పంపిన 'కథావాహిని' చేరింది. నా కథను అందులో చేర్చినందుకు కృతజ్ఞతలు.

డా॥ ఉన్నవ గోపాలకృష్ణ (రవి) స్మారక కథల పోటీకి నేను పంపిన కథ తిరిగి వస్తుందని నాకు తెలుసు. 'ప్రేమాథితి' అన్న (ప్రేమాతిథి) పెద్ద తప్పు రాసి అలా పంపాక, తిరిగీ వ్రాతపతి చదువుతూ నా తప్పు తెలుసుకుని చాలా బాధ పడ్డాను.

నా మరో కథకి మీరు పోటీ కథల్లో బహుమతినిచ్చినందుకు ఆశ్చర్యనందాలు కలిగాయి. మళ్ళీ కృతజ్ఞతలు.

మీరు పంపిన విజయలక్ష్మీ రామకృష్ణన్ చిన్న కథలూ, పంచామృతమూ పుస్తకాలూ అందినవి. కృతజ్ఞతలు. వీటికంతా కృతజ్ఞతలు చెప్పేంతలోనే ఈ రోజు బహుమతి తాలూకు డి.డి. కూడా అందినది. తిరిగీ కృతజ్ఞతలు.

కొత్త సీరియల్ చదువుతుంటే ఒళ్ళు జలదరించే సన్నివేశాలు, వాతావరణంలోకి తీసికెళ్ళి నిలచెప్పే కథనం - బావుంది. ప్రతి సంచికలోనూ ఏదో ఒక ఎడ్యుకేటివ్ ఆర్టికల్ ఉండేలా మీరు తీసుకుంటున్న శ్రద్ధకి అభినందనలు.

- **సుధారమ** (డొంబివిలి)

ఏ వయసులో కొత్త మిత్రుల్ని సంపాదించుకోలేమో ఆ వయసులో స్వంత మిత్రులు మిమ్మల్ని విడిచి శాశ్వతంగా వెళ్ళిపోవడం బాధాకరం. మీరు మీ మిత్రునికిస్తున్న నివాళి అభినందనీయం.

- **గాంధారప్పు ప్రేమానందం** (ఉక్కునగరం) ☸

## 'సిలికానాంధ్ర - రచన' మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జానపద గీత రచనల పోటీ ఫలితాలు

సిలికానాంధ్ర సంస్థ ఇటీవల అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలోని సిలికాన్ వేలీలో విజయవంతంగా ప్రదర్శించిన నాల్గవ ఆంధ్ర సాంస్కృతికోత్సవం సందర్భంగా నిర్వహించిన జానపద గీత రచన పోటీలలో గెలుపొందిన విజేతల వివరాలు క్రింద పొందుపరుస్తున్నాం. పోటీలకు మొత్తం 600 పైగా పాటలు అందాయి. ఆశించినంతగా వస్తు వైవిధ్యం కనిపించకపోయినా పాటల శైలిలో, శిల్పంలో కొత్తదనం కనిపించింది. నాలుగైదు వడపోతల అనంతరం న్యాయనిర్ణేతలు ప్రకటించిన జాబితా :

**ప్రథమ బహుమతి రూ. 10,000/-**

**సుదేరా** (విశాఖపట్నం)

**ద్వితీయ బహుమతి రూ. 5,000/-**

**గోదా విజయలక్ష్మి** (విశాఖపట్నం)

**తృతీయ బహుమతి రూ. 3,000/-**

**వి. లలిత** (హైదరాబాద్)

**ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కటి రూ. 1000/-)**

**డా॥ సురేంద్ర కె. దారా** (కాలిఫోర్నియా)

**వారణాసి నాగలక్ష్మి** (హైదరాబాద్)

**స్వర్ణ (పి. స్వర్ణకుమారి)** (రాజమండ్రి)

**డా॥ వి. పోతన్న** (కర్నూలు)

**సి.బి. కృష్ణ** (వనస్థలిపురం)

**బోదెం భాస్కర్** (విశాఖపట్నం)

**కొండముది సాయి కిరణ్‌కుమార్** (బాదల్‌పూర్, మహారాష్ట్ర)

**డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్** (హైదరాబాద్)

**యం. స్వరాజ్యలక్ష్మి** (హైదరాబాద్)

**చిమ్మపూడి శ్రీరామమూర్తి** (హైదరాబాద్)

**న్యాయ నిర్ణేతలు**

శ్రీమతి డా॥ అవసరాల (వింజమూరి) అనసూయాదేవి, శ్రీ 'సిరివెన్నెల' సీతారామశాస్త్రి, శ్రీ కిరణ్‌ప్రభ

**బహుమతి ప్రదాతలు**

శ్రీ గుండావెల్లి శాయి, శ్రీమతి గుండావెల్లి వీణ

(సిలికాన్ వేలీలోని ప్రముఖ యువ పారిశ్రామికవేత్తలు)

బహుమతి పొందిన పాటలు 'రచన', సిలికానాంధ్ర సంస్థ నిర్వహించే వెబ్ మాసపత్రిక 'సుజనరంజని' (www.siliconandhra.org) లో కూడా ప్రచురించబడతాయి.

విజేతలకు బహుమతి మొత్తం త్వరలో అందజేయబడుతుంది.

విజేతలందరినీ 'సిలికానాంధ్ర' మరియూ 'రచన' మాసపత్రికలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాయి.




**శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథలు**



మొదటి సంపుటం: 288 పేజీలు;
రెండవ సంపుటం: 244 పేజీలు;
మూడవ సంపుటం : 264 పేజీలు;
వెల: ఒక్కొక్కటి : రు. 100/-;
ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్;
విశాలాంధ్ర వారి అన్ని బ్రాంచీలలోనూ లభ్యం.

సమకాలీన సాంఘిక పరిస్థితులకు చిత్తశుద్ధిగల రచయితలు కథారూపమిస్తే ముందుతరాల వారికది చరిత్ర అవుతుంది. సమకాలీన దురాచారాలను తార్కికంగా విమర్శిస్తూ, సంస్కరణలకు ప్రబోధిస్తే అది అన్నితరాలకూ మార్గదర్శకమౌతుంది. అత్యున్నతస్థాయి కథలు ఇతివృత్తానికీ, శైలికీ, కథనానికీ, కల్పనా పటిమకూ, సంభాషణా చాతుర్యానికీ, పాత్ర చిత్రణకూ మాత్రమే ప్రాధాన్యాన్నిస్తాయి. ఆ స్థాయి పరిమళంతో గుబాళించేలా చరిత్రనూ, ప్రబోధాన్నీ ఇముడ్చుకున్నప్పుడు- అవి శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథలని నిరుకుగా చెబితే ఎవరూ మిడుతూ మిడుతూ పులుకూ పులుకూ చూడనవసరం లేదు. శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి 75 వ్రాస్తే వాటిలో 25 కథలను మూడు సంపుటాలుగా వెలువరించిన 'విశాలాంధ్ర ప్రచురణ సంస్థ' సాహిత్యసేవ ప్రశంసనీయం. జాతిమతకుల భేదాలకు అతీతమైన సందేశాన్ని నింపుకున్న ఈ కథలు గోదావరీతీరానికి, ఛాందస బ్రాహ్మణ కుటుంబాలకూ పరిమితమైనట్లు కనిపించినా వీటిలోని సమస్యలకు సార్వజనీనత ఉంది. ఒక కులం వారిదే అయినా వ్యావహారిక భాషలోని సొగసు విశ్వరూపమై దర్శనమిస్తుంది. పరిమాణం విషయం పక్కన పెడితే ప్రతి కథా ఎన్నో జీవితాలకూ, జీవిత సత్యాలకూ, సజీవ పాత్రలకూ దర్పణమై నిలుస్తుంది. మొదటి సంపుటంలో శ్రీయుతులు ఏటుకూరి బలరామమూర్తి, పోరంకి దక్షిణామూర్తి, రెండవ సంపుటంలో శ్రీ వాకాటి పాండురంగరావు, మూడవ సంపుటంలో ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి కథలనూ, కథకుణ్ణీ సమర్థవంతంగా విశ్లేషించారు. సాటి రచయితలకు ప్రయోజనకరమనిపించేలా తను కథలెలా వ్రాసినదీ మొదటి సంపుటంలో వివరించారు రచయిత. ఈ వ్యాసాలన్నీ చదివితే కానీ పుస్తకాలు పూర్తిగా చదివినట్లు కాదు. వ్యాసకర్తలందరూ అభినందనీయులు.

## మొదటి సంపుటం

ఇందులో ఏడు కథలున్నాయి. వీటిలో నాలుగు ఇప్పటి పరిభాషలో నవలికలనిపించుకుంటాయి. వాటిలో 'అన్నంతపనీ జరిగింది'లో అసహాయ వితంతువు ముప్పై ఏళ్ళ జానకమ్మ జీవితానుభవాల్లో "డబ్బయ్యేళ్ళ మొగుడు ముక్కుపొడుం నూరిపెట్టలేదని గింజుకోవడం- ఎనబయ్యేళ్ళ పెద్దాడపడుచు, మొగుడు మంచాన పడిఉండగా నీకా పువ్వుల బేరం ఏమిటే, అని రుంజుకోవడం- అరవయ్యేళ్ళ చిన్నాడపడుచు, ఏకాదశిపూటా రాత్రి నీకు అన్నం పెడతానేం? ఇంద, ఈ కాస్తా మింగి తగలడు, అంటూ నీళ్ళు కారుతున్న చలిమిడి ముందుపడేసి పోవడం- పక్కయింట్లో అద్దెకున్న భావకవి గోడ అవతల పచారు చేస్తూ ఏడుపు పాటలు పాడడం" పాఠకుల ముందు కదిలే బొమ్మలౌతాయి. భర్త పోయేక జానకమ్మకు, డబ్బులో మునిగితేలుతున్న లాయరు చంద్రమౌళి పంతులు కూతురు సుభద్రకు చదువుచెప్పే పని దొరికితే ఒంటరి ఆడదాన్ని దోచుకోవాలనుకునే తుంటరుల ఆలోచనలు, పుట్టించే పుకార్లు - నేటి సినీ రచయితల సంభాషణా చాతుర్యాన్ని స్ఫురింపజేస్తాయి. బాలవితంతువు సుభద్రనామె తల్లిలా చూసుకుంటోందని గ్రహించిన పంతులు జానకమ్మను పెళ్ళి చేసుకుంటే అందుకుకాక- సవతి కూతుర్ని ఆమె ప్రేమించిన పేద యువకుడు రామచంద్రానికిచ్చి పెళ్ళి చేయడానికి ఒప్పుకున్నాడని - పంతులు ఔన్నత్యాన్ని గుర్తించిన జానకమ్మ వంటి పాత్ర అపురూపం అనిపిస్తుంది. రెండు వితంతు వివాహాలను యథాలాపమనిపింపజేసిన ఈ కథ నిజానికి సుభద్ర ప్రేమను ప్రదర్శించే మనోహర ప్రణయకావ్యం. ఈ కథ గురించి శ్రీపాద వారి కథలపై పీహెచ్‌డీ చేసిన డా. చామర్తి కనకయ్య, "సంఘ సంస్కారాశయంకన్న ప్రణయానికి ప్రాధాన్యం లభించిన వితంతు పునర్వివాహేతివృత్తంగల శాస్త్రి గారి కథలలో ఉత్తమశ్రేణికి చెందిన కథ" అనడం సముచితం.

'ఇల్లుపట్టిన వెధవాడపడుచు' లో బుచ్చమ్మ ఆలోచనలు రచయిత సునిశిత మనస్తత్వ పరిశీలనకు నిదర్శనం. రైళ్ళ ఆలశ్యం అప్పట్నించీ ఉందే అనిపించినా, కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, ధరలు ఇప్పుడు లేవే అని మనసు చివుక్కుమంటుందీ కథ చదువుతూంటే. బుచ్చమ్మ తన తమ్ముడు చలపతిని గుప్పెట్లో ఉంచుకుందుకు కాపురానికి వచ్చిన మరుక్షణం నుంచీ అతడి భార్య జోగమ్మను

(మిగతా భాగం పత్రికలో చదవండి)